SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 364 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | గురువారం 19-03-2026

★పోలవరం ప్రాజెక్టులోని వివిధ ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం

★పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును అందించిన సీఎం

★ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ డ్రగ్స్ వ్యవహారంపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు.

★తిరుపతి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఇంఛార్జి మంత్రతో సమావేశమైన సీఎం ..ఈ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు.

★యువకుడు, రాజకీయ నేపథ్యం ఉందని అవకాశం ఇస్తే.. ఇలా పార్టీలకు వెళ్లి డ్రగ్స్ తీసుకోవడం ఏంటంటూ ఫైరయ్యారు.

★ఆ పార్టీలకు వెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని నిలదీశారు.

★పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టే ఇలాంటివారిని పార్టీ మోయాలా? అని ప్రశ్నించారు. క్రమశిక్షణ, విలువలు పాటించకుండా, వాటిని ఉల్లంఘించి రాజకీయాలు చేయాలనుకునేవారు ఎంతటివాళ్లైనా సరే ఉపేక్షించేది లేదన్నారు.

### మూడు నెలల్లో సుపరిపాలనతో పాజిటివ్ పర్సెప్షన్

# మరింత పెరగాలి

**ఇలాంటి వారు పార్టీకి అవసరమా ?**

**పనులకు, అవసరాలకు ఖర్చు లేకుండా ప్రయాణం చేయవచ్చు.**

**క్రమశిక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు**



ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ డ్రగ్స్ వ్యవహారంపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. తిరుపతి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఇంఛార్జి మంత్రతో సమావేశమైన సీఎం ..ఈ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. యువకుడు, రాజకీయ నేపథ్యం ఉందని అవకాశం ఇస్తే.. ఇలా పార్టీలకు వెళ్లి డ్రగ్స్ తీసుకోవడం ఏంటంటూ ఫైరయ్యారు. ఆ పార్టీలకు వెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. మిగతా 2లో

### బిజెపి ప్రభుత్వం మన్రేగా

# పథకాన్ని బ్రస్టు పట్టించింది

భీమిలి నియోజకవర్గం, కోరాడ గ్రామంలో MGNREGA పరిరక్షణ యాత్ర

మన్రేగా పథకానికి, VB G- RAM కి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది – వైఎస్ షర్మిలా రెడ్డి

125 రోజులు పని కల్పన అనేది ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం – వైఎస్ షర్మిలా రెడ్డి

బీజేపీ అధికారంలో వచ్చాక సగటున ప్రతి ఏడాది 52 రోజులు పని ఇవ్వలేదు – వైఎస్ షర్మిలా రెడ్డి



ప్రజానాయకుడు 5 ఏళ్లు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్నాడు 5 ఏళ్ల పాటు ప్రజలకు ఏం కావాలో అడిగి అన్ని పథకాలు ఇచ్చాడు ఆరోగ్య శ్రీ , ఫీజు రీయింబర్స్, రుణమాఫీ , ఉచిత కరెంటు ఇవ్వని "= పథకాలు "= ముఖ్యమంత్రిగా 2006 పిబ్రవరి 2 న మన్రేగా పథకానికి శ్రీకారం చుట్టారు ఈ పథకాన్ని సోనియా గాంధీ , ప్రధాని మన్మోహన్ సింగ్ గారి చేతుల మీదుగా ప్రారంభం అయ్యింది అనంతపురం ఒకప్పుడు కరువు జిల్లా అందుకే దేశంలో తొలి సారి ఇక్కడే ఈ పథకాన్ని తీసుకొచ్చారు మిగతా 2లో

## రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదు : ప్రధాని మోదీ



⌘అయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు.

⌘పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మిగతా 2లో

## ప్రతి జిల్లాలోనూ ప్రధానమైన గ్రామ దేవతలను సందర్శించాలి



❄ఉగాది సందర్భంగా బీజేపీ శ్రేణులకు కీలక సూచనలు చేసిన మాధవ్

❄ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేశారు.

❄రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని బీజేపీ కార్యాలయాల్లో ఉగాది వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని మాధవ్ ఆదేశించారు.

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిగతా 2లో

### 'కోర్టు తీర్పులకు భిన్నంగా

# పోలీసులు వ్యవహరించారు'

**నన్ను ఫిజికల్‌గా హరాస్‌మెంట్ చేశారు: అంబటి రాంబాబు**

- సీఎం చంద్రబాబు పై తాను చేసిన దూషణలు కేసు లో తనను ఫిజికల్‌గా హరాస్‌మెంట్‌చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.
- తనను అరెస్ట్ చేసిన రోజు రాత్రి సమయంలో పోలీసులు లాకప్ నుంచి బయటకు తీసుకెళ్లారని తన రెండు కాళ్లు చీల్చి హింసించారని ఆయన పేర్కొన్నారు.




సీఎం చంద్రబాబు పై తాను చేసిన దూషణలు కేసు లో తనను ఫిజికల్‌గా హరాస్‌మెంట్‌చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.తనను అరెస్ట్ చేసిన రోజు రాత్రి సమయంలో పోలీసులు మిగతా 2లో

### రాయలసీమను అన్ని విధాలా అభివృద్ధి

# చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదే

**లాభసాటి వ్యవసాయమే లక్ష్యం**

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- 'రైతన్న మీకోసం' రైతులకు ఎంతో లబ్ధి
- మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా సాగు
- ఏయే పంటలు వేయాలో వివరించనున్న నిపుణులు
- గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా రాయలసీమ
- రాయలసీమ ప్రాజెక్టుల చర్చకు రెడీ...



రూ.30 కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా తీర్చిదిద్దనున్నామని, దీంతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోనున్నాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో మిగతా 2లో

# అమెరికా వదిలి వెళ్తే రూ. 2.40 లక్షల నగదు



- అమెరికాలో ఉన్న వలసదారులకు ట్రంప్ ప్రభుత్వం భారీ ఆఫర్ ప్రకటించింది.

అమెరికాలో ఉన్న వలసదారులకు ట్రంప్ ప్రభుత్వం భారీ ఆఫర్ ప్రకటించింది. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వారిని తిరిగి తమ స్వదేశాలకు పంపేందుకు ట్రంప్ ప్రభుత్వం 'ప్రాజెక్ట్ హోమ్‌కమింగ్' మిగతా 2లో

➢రెండేళ్లలోనే ని రూ.3.30 లక్షల కోట్ల అప్పులు..

➢క్యాలెండర్ ప్రకటించి పథకాలు అమలు..

➢జగన్ ఇచ్చిన పథకాలన్నీ బాబు రద్దు చేశాడు.. కూటమి సర్కారుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

➢కోవిడ్ లాంటి పరిస్థితుల్లోనూ జగన్ ప్రజలకు సంక్షేమ పథకాలను ఇచ్చాడు.. ప్రతి ఇంటికీ మేలు చేశాడు

➢కోవిడ్‌లోనూ జగన్ ఎలా చేయగలిగాడు?..

➢ఇప్పుడు అలాంటిదేమీ లేకున్నా చంద్రబాబు ఎందుకు ఇవ్వడం లేదనే చర్చ ప్రతి ఇంటా సాగుతోంది

➢మా హయాంలో రూ.3.31 లక్షల కోట్లు అప్పులు చేస్తే.. అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నేరుగా రూ.2.73 లక్షల కోట్లు వేశాం

➢బాబు రెండేళ్లలోనే రూ.3.30 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసినా పథకాలు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు

### చంద్రబాబు హామీలన్నీ

# 'మోసాలుగా తేలాయ్'

**తెలుగు ప్రజలకు వైఎస్ జగన్ ఉగాది శుభాకాంక్షలు**

**జర్నలిస్టులకు అండగా ఉంటా: వైఎస్ జగన్**

**అంతా జేబులు నింపుకొంటున్నారు..**



వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని బుధవారం, మార్చి18 హైదరాబాద్ జర్నలిస్ట్ కె.వెంకట్రామి రెడ్డి (కేవీఆర్) కలిశారు. తనను కర్నూలు పోలీసులు వేధించిన తీరును ఆయన వివరించారు. హైకోర్ట్‌లో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో విడుదల చేసినట్టు కేవీఆర్ తెలిపారు.తప్పుడు కేసులపై ఆందోళన మిగతా 2లో



## అమెరికా వదిలి వెళ్తే రూ. 2.40 లక్షల నగదు

అనే వినూత్న పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.దీనికి సంబంధించి మే 9, 2025న అధ్యక్షుడు ట్రంప్ ఒక ప్రత్యేక ప్రకటన పై సంతకం చేశారు. స్వచ్ఛందంగా దేశాన్ని విడిచి వెళ్ళే అక్రమ వలసదారులకు ఆర్థిక సాయం తో పాటు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. తొలుత 1,000 డాలర్లుగా ఉన్న ఈ నగదు ప్రోత్సాహాన్ని, జనవరి 2026 నుంచి ప్రభుత్వం 2,600 డాలర్లకు (సుమారు రూ. 2.15 లక్షల నుంచి రూ. 2.40 లక్షలు) పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే వారు 'సీబీపీ హోమ్' (జదీూ ఔశీవవ) అనే మొబైల్ యాప్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను పూర్తి చేసిన వారికి ప్రభుత్వం ఉచితంగా విమాన టిక్కెట్లు అందించడమే కాకుండా, వారు తమ స్వదేశానికి చేరుకున్నట్లు యాప్ ద్వారా ధ్రువీకరణ జరిగిన వెంటనే సదరు నగదు బోనస్‌ను అందజేస్తుంది. ఈ పద్ధతి ద్వారా వచ్చే వారిని అరెస్ట్ చేయకుండా, ఎటువంటి బేడీలు లేకుండా సాధారణ ప్రయాణికుల్లా గౌరవప్రదంగా పంపిస్తామని హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ విభాగం స్పష్టం చేసింది. అంతేకాకుండా, గతంలో నిబంధనలు ఉల్లంఘించినందుకు పడే జరిమానాలను కూడా ఈ పథకం కింద ప్రభుత్వం మాఫీ చేస్తుంది.ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక బలమైన ఆర్థిక కారణం ఉంది. ఒక అక్రమ వలసదారుడిని బలవంతంగా డిపోర్ట్ చేయడానికి ప్రభుత్వానికి సుమారు 18,245 డాలర్ల ఖర్చవుతుండగా, ఈ ఎగ్జిట్ బోనస్ పథకం ద్వారా కేవలం 5,100 డాలర్లతోనే పంపే అవకాశం ఉందని అధికారులు లెక్కలు వేశారు. దీనివల్ల ఒక్కో వ్యక్తిపై సుమారు 13,000 డాలర్ల మేర అమెరికా పన్ను చెల్లింపుదారుల సొమ్ము ఆదా అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఈ పథకం ద్వారా లక్షలాది మంది స్వచ్ఛందంగా తమ దేశాలకు వెళ్ళిపోవడానికి దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.

## హోర్ముజ్ వద్ద అమెరికా భయానక దాడులు.. ఇరాన్‌కు భారీ నష్టం?

చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈ కీలక జలమార్గం సమీపంలోని ఇరాన్ క్షిపణి స్థావరాలపై అమెరికా సైన్యం దాడులు చేసింది.అమెరికా సైన్యం తాజాగా హోర్ముజ్ జలసంధి వద్ద ఉన్న ఇరాన్ క్షిపణి స్థావరాలపై అత్యంత శక్తివంతమైన బాంబులతో దాడి చేసింది. జలసంధి సమీపంలోని ఇరాన్ తీరప్రాంతంలో పటిష్టంగా ఉన్న ఇరాన్ క్షిపణి స్థావరాలపై పలు 5,000-పౌండ్ల డీప్ పెనెట్రేటర్ బాంబులను ప్రయోగించినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ స్థావరాల్లోని ఇరాన్ నౌకా విధ్వంసక క్రూయిజ్ క్షిపణులు జలసంధిలో అంతర్జాతీయ నౌకాయానానికి ముప్పుగా పరిణమించాయి అని చెప్పుకొచ్చింది.అమెరికా, ఇజ్రాయెల్ తమ దేశంపై చేస్తున్న యుద్ధానికి ప్రతీకారంగా, ప్రపంచ చమురులో ఐదో వంతు ప్రవహించే హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన తర్వాత ఈ బాంబు దాడి జరిగింది. ఈ దిగ్బంధనం సముద్ర రవాణాను తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలకు కారణమైన విషయం తెలిసిందే. అయితే, జలసంధిపై ఇరాన్ ఇప్పటికే ఒక ప్రకటన కూడా చేసింది. యుద్ధంలో పాల్గొనని దేశాలకు చమురు సరఫరా చేసే నౌకలకు అనుమతిస్తున్నట్టు తెలిపింది.2022లో ఎయిర్ ఫోర్స్ టైమ్స్ నివేదిక ప్రకారం, బంకర్ బస్టర్ అని పిలవబడే ఈ బాంబుల ఖరీదు సుమారు వి288,000. అయినప్పటికీ, గత సంవత్సరం ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా వేసిన 30,000 పౌండ్ల (13,600 కిలోల) బాంబుల కంటే ఇవి తక్కువ శక్తివంతమైనవి. ఇవి సాధారణ బాంబులతో ధ్వంసం చేయలేని భూగర్భ బంకర్లు, కాంక్రీట్ కట్టడాలు వంటి గట్టి నిర్మాణాలను ఛేదించడానికి ఉపయోగిస్తారు.

## ప్రతి జిల్లాలోనూ ప్రధానమైన గ్రామ దేవతలను సందర్శించాలి

అన్ని బీజేపీ కార్యాలయాల్లో ఉగాది వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని మాధవ్ ఆదేశించారు. ప్రతి కార్యాలయంలోనూ పురోహితులను పిలిపించి పూజలు నిర్వహించడంతో పాటు, కొత్త ఏడాది ఫలితాలను తెలిపే పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి జిల్లాలోనూ ప్రధానమైన గ్రామ దేవతలను సందర్శించాలని చెప్పారు. పార్టీ తరపున గ్రామ దేవతలకు సంప్రదాయబద్ధంగా సారె సమర్పించే కార్యక్రమాన్నిచేపట్టాలని సూచించారు. డప్పు వాయిద్యాలు, ఊరేగింపులతో పండుగను జరుపుకుంటూ స్థానిక ప్రజలతో కలిసి వేడుకల్లో భాగస్వామ్యం కావాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.ఉగాది పర్వదినం సందర్భంగా పార్టీ శ్రేణులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్(ూఎచీ మీఱఅష్ట్రుజ) దిశానిర్దేశం చేశారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా నేతలు, కార్యకర్తలతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని బీజేపీ కార్యాలయాల్లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యాలయంలో పురోహితులను పిలిపించి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పంచాంగ శ్రవణం తప్పనిసరిగా జరగాలని ఆయన ఆదేశించారు.ప్రతి జిల్లాలోని ముఖ్యమైన గ్రామ దేవతలను పార్టీ నాయకులు సందర్శించాలని మాధవ్ సూచించారు. గ్రామ దేవతలకు పార్టీ తరపున సంప్రదాయబద్ధంగా సారె సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి స్థానిక ప్రజలతో కలిసి ఈ వేడుకలు జరపాలని ఆదేశించారు. కొత్త అమావాస్య, ఉగాది సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు.. ప్రజలతో మమేకమై చేయాలని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

## రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదు : ప్రధాని మోదీ

రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు.అయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విబేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు.రాజ్యసభలో సీనియర్ సభ్యులుగా ఉన్న మాజీ ప్రధాని దేవగౌడ, ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే, ఎన్సీపీ నేత శరద్ పవార్‌పై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. ఆ ముగ్గురూ రాజకీయాల్లో మహాయోధులన్నారు. పార్లమెంట్ కోసం వారి సగం కన్నా ఎక్కువ జీవితాన్ని అంకితం చేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వారు సభలకు హాజరువుతున్న తీరు, వారిలో అంకితభావం అసాధారణమైందన్నారు. కొత్తగా ఎంపికైన ఎంపీలు వారి నుంచి స్ఫూర్తి పొందాలని ప్రధాని ఆశించారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు.పార్లమెంట్ ప్రక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు.

## వివేకా గొడ్డలివేటుపై జగన్నాటకాలు

ఆయన వీడియో విడుదల చేశారు.చెల్లెలి బాధపై స్పందించాల్సింది పోయి.. అవినాష్ రెడ్డితో ప్రెస్ మీట్ పెట్టించి ఆమెపై ఆరోపణలు చేయించడాన్ని తప్పుపట్టారు. నిందితులే ఇతరులపై నిందలేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వివేకానంద హత్యకేసులో నిజానిజాలను దాచేందుకు వైఎస్సార్సీపీ తపిస్తోందని, బాబాయ్ ను చంపిన వారిని కాపాడేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని అనగాని ఆరోపించారు.ఐదేళ్ల కాలంపాటు జగన్ సీఎంగా ఉన్నప్పుడే వివేకా హత్యకేసులో వాస్తవాలను ఏమార్చారని దుయ్యబట్టారు. అధికారం పోయాక తమ బలప్రదర్శన చేస్తున్నారే తప్ప ప్రజలపై ప్రేమ లేదన్నారు. జగన్ చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మకుండా.. వాళ్లను 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. వివేకా హత్యపై జగన్, అవినాష్ రెడ్డి వ్యాఖ్యల వీడియోలను ఆయన ఈ సందర్భంగా ప్రదర్శించారు. వివేకానంద చాలా మంచి వ్యక్తి అని చెప్పి.. మళ్లీ వాళ్లే తిట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ హత్యకేసులో త్వరలోనే తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని, ఇంట్లో ఉన్న మహిళలకు అండగా ఉండాలని జగన్‌ను కోరుతున్నామని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రం బాగుండాలన్న తపనతో పనిచేస్తుంటే.. ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేయడాన్ని మంత్రి తప్పుపట్టారు.

## 'ముస్లింలను చంద్రబాబు మోసం చేశారు'

లేకుండా అంతా కలిసి కూర్చుని భోజనం చేస్తూ భగవంతుడి ఎదుట అందరం సమానమే అనే భావన కలిగిస్తున్నారు.పవిత్ర పుణ్య రోజుల్లోనూ..అయితే ఈ రంజాన్, ఇఫ్తార్ విందులను కూడా కొందరు రాజకీయం చేస్తున్నారు. పవిత్ర పుణ్య రోజుల్లోనూ విమర్శలకు పాల్పడుతున్నారు. ఎదుట పార్టీలపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రసంగించారు. అయితే ఈ ప్రసంగాన్ని మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా తప్పుబట్టారు. ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు అసత్యాలు మాట్లాడారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చేసిందేమీ లేదన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన అంశాలు నెరవేర్చలేదని అంజాద్ బాషా విమర్శించారుఅయితే అంజాద్ బాషా చేసిన కామెంట్లపై టీడీపీ నేతలు స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తున్నారు. జగన్ హయాంలోనే ముస్లిం(వీబంశ్రీఱఎ)లకు ఎలాంటి పథకాలు అందలేదని విమర్శించారు. పండగలను కూడా రాజకీయాలకు వాడే పార్టీ వైసీపీ అని ఎద్దేవా చేశారు.చంద్రబాబు ముస్లింలను మోసం చేశారని.. పవిత్ర ఇఫ్తార్‌లో పాల్గొని కూడా అబద్ధాలు చెప్పటం బాధాకరమని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇమామ్‌లకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ.5 వేలు ఇస్తానని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. చెప్పినట్టుగానే అధికారంలోకి రాగానే ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌ది" అని అంజాద్ బాషా గుర్తు చేశారు."చంద్రబాబు 2019-24 మధ్య పెట్టిన బకాయి రూ.24 కోట్లను కూడా జగనే తీర్చారు. మొన్నటి ఎన్నికలకు ముందు ముస్లింలకు ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదు. 50 ఏళ్లు దాటిన ముస్లింలకు పెన్షన్ ఇస్తానన్న చంద్రబాబు ఎందుకు ఇవ్వటం లేదు?. ఈద్గాలు, ఖబరస్థాన్‌లకు భూమి ఇస్తానన్న చంద్రబాబు ఎందుకు ఇవ్వలేదు?" అంటూ అంజాద్ బాషా నిలదీశారు."విజయవాడలో హజ్ హౌస్ నిర్మిస్తానని చెప్పి, ఇప్పటికీ స్థలం కూడా కేటాయించలేదు. నూర్ బాషా కార్పోరేషన్‌కు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. గౌరవ వేతనం కూడా ఆర్నెళ్లుగా ఇవ్వకుండా బకాయి పెట్టారు. గట్టిగా పోరాటం చేస్తే రిలీజ్ చేసి పండుగ చేసుకోమంటున్నారు.

## మూడు నెలల్లో సుపరిపాలనతో పాజిటివ్ పర్సెప్షన్ మరింత పెరగాలి

పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టే ఇలాంటివారిని పార్టీ మోయాలా? అని ప్రశ్నించారు. క్రమశిక్షణ, విలువలు పాటించకుండా, వాటిని ఉల్లంఘించి రాజకీయాలు చేయాలనుకునేవారు ఎంతటివాళ్లైనా సరే ఉపేక్షించేది లేదన్నారు.ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండే నాయకుడే సుదీర్ఘ రాజకీయాలు చేయగలరని సీఎం తెలిపారు. ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఇకపై ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని సూచించారు. మూడు నెలల్లో సుపరిపాలనతో పాజిటివ్ పర్సెప్షన్ మరింత పెరగాలని తెలిపారు. జిల్లాలోని ఎమ్మెల్యేల పనితీరుపై.. కచ్చితమైన డేటాతో సీఎం చంద్రబాబు నివేదికలు ఇచ్చారు. మైక్రోలెవల్లో వివిధ అంశాలపై తన అభిప్రాయాలను సీఎం వెల్లడించారు. కాగా.. నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధులు కావాలని ఎమ్మెల్యేలు అడగ్గా.. వాటిని విడుదల చేయాలని సీఎం అధికారుల్ని ఆదేశించారు.మొయినాబాద్ డ్రగ్స్ కేసు వ్యవహారం తెలుగుదేశం పార్టీలో పెను తుపాను సృష్టిస్తోంది. ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ పేరు ఈ కేసులో ప్రముఖంగా నిపించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. క్రమశిక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో చంద్రబాబు ఈ అంశంపై స్పందిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. యువతను రాజకీయాల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పుట్టా మహేశ్ కు ఎంపీ టికెట్ ఇస్తే, ఆయన ఆ అవకాశాన్ని దుర్వినియోగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి డ్రగ్స్ పార్టీలకు వెళ్లడం క్షమించరాని తప్పని, ఇలాంటి వారి ప్రవర్తన వల్ల పార్టీ సమాధానం చెప్పుకోవాల్సి రావడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దురలవాట్లతో పార్టీ పరువు తీసే వారిని మోయాల్సిన అవసరం తెలుగుదేశం పార్టీకి లేదని చంద్రబాబు కుండబద్దలు కొట్టారు.టీటీడీ మాజీ చైర్మన్, ప్రస్తుత మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కుమారుడైన మహేశ్... మంచి రాజకీయ నేపథ్యం ఉండి కూడా ఇలా ప్రవర్తించడం సరికాదని చంద్రబాబు హితవు పలికారు. ఇప్పటికే పార్టీ నుండి షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయని, ఐదు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించామని గుర్తు చేశారు. వివరణ సంతృప్తికరంగా లేకపోతే కఠినమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. నాయకులంతా ప్రజల్లో విశ్వసనీయతను కాపాడుకోవాలని, వ్యక్తిగత ప్రవర్తన విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని పార్టీ నేతలకు సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కీలకమైన ఓడరేవుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి మరింత సహకారం లభించింది. శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములను ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుకు బదలాయించేందుకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు."మా డబుల్ ఇంజిన్ సర్కార్ కృషితో మూలపేట పోర్టు అభివృద్ధికి పెద్ద ఊతం లభించింది. నౌపడ సాల్ట్ ఫ్యాక్టరీకి చెందిన 385.24 ఎకరాల ఉప్పు భూములను ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుకు బదిలీ చేసేందుకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలపడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. ఈ నిర్ణయం పోర్టు అభివృద్ధికి, ముఖ్యంగా కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన కనెక్టివిటీని బలోపేతం చేయడానికి గణనీయంగా దోహదపడుతుంది.ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల సాధికారత దిశగా ఈ కీలక ముందడుగు వేసినందుకు గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. పోర్టులే దేశ ప్రగతికి చోదకాలు అనే ఆయన దార్శనికతకు అనుగుణంగా, మూలపేట పోర్టు ఇకపై ఒక కీలక కేంద్రంగా అవతరించబోతోంది.వికసిత భారత్ నిర్మాణంలో ఇది తన వంతు పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నాను. అదేవిధంగా, ఈ ప్రక్రియలో నిరంతరం తమ మద్దతును అందిస్తున్న గౌరవనీయులైన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గారికి కూడా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.ఈ భూ బదలాయింపు నిర్ణయంతో పోర్టు నిర్మాణంలో ఉన్న ఒక ముఖ్యమైన అడ్డంకి తొలగిపోయింది. పోర్టుకు అవసరమైన రోడ్డు, రైలు మార్గాలు వంటి అనుబంధ మౌలిక సదుపాయాల కల్పన ఇకపై వేగంగా జరగనుంది. ఈ పరిణామం రాష్ట్ర ఓడరేవుల ఆధారిత అభివృద్ధికి, తద్వారా ఆర్థిక ప్రగతికి మరింత ఊతాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. ఈ నిర్ణయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనుంది.ప్రాజెక్టు నిర్వాసితులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి, నదులు అనుసంధానం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనం కలుగుతుందిగత పాలకులు నిర్వాసితులను పట్టించుకోలేదు. వరద నీటిలో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారురంపచోడవరం నియోజకవర్గం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేశాం.ప్రాజెక్టు నిర్వాసితులు రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ ఇళ్లను, భూములను, త్యాగం చేశారుఈ ఉగాది పండుగను పురస్కరించుకుని నిర్వాసితుల ఖాతాల్లో రూ.226 కోట్లు జమ చేస్తున్నాంవచ్చే ఉగాది తర్వాత రెండు నెలల్లోనే పోలవరం ప్రాజెక్టు పూర్తై మన అందరి కల సాకారం అవుతుంది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రాం వాల్ దెబ్బతింది. నిపుణులతో అధ్యయనం చేయించి ఇప్పుడు మళ్లీ కొత్త డయాఫ్రాం వాల్ నిర్మాణం చేపడుతున్నాంవారం రోజుల్లో డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి అవుతుంది. ప్రాజెక్టులో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి21 నెలల్లో ప్రాజెక్టు పనులు వేగవంతం చేశాం. 2025 జనవరిలో సంక్రాంతి పండుగలో మొదటి విడతగా నిర్వాసితులకు రూ.800 కోట్లు ఇచ్చాందీపావళికి రెండో విడతగా రూ.916 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశాంఇప్పుడు మూడో విడతగా ఉగాదిని పురస్కరించుకుని నిర్వాసితులకు రూ.226.6 కోట్లను చెల్లిస్తున్నాంఈ 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1943.53 కోట్లను చెల్లించాం.ప్రాజెక్టు రెండు దశలుగా నిర్మితం అవుతోంది. తొలిదశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారు75 నిర్వాసిత కాలనీల్లో ఇప్పటికే 26 పూర్తి అయ్యాయి. ఇంకా 49 కాలనీలు నిర్మాణంలో ఉన్నాయి2026 డిసెంబరు నాటికి వీటి నిర్మాణం పూర్తి అవుతుంది. ఇంకా రూ.3,500 కోట్ల మేర ఖర్చు చేయాల్సి ఉందిప్రతీ నిర్వాసితుడికి రూ.3.5 లక్షల మేర ఇంటి నిర్మాణం కోసం ఇస్తున్నాం. ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచాంకేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నిబద్ధతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తోంది. గత పాలనలో తప్పులు జరిగాయి. లబ్దిదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాంపారదర్శకంగా నిర్వాసితులకు చెల్లింపులు చేస్తున్నాం. నిర్వాసితులు దళారులను నమ్మి మోసపోవద్దు. మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే గౌరవం నాకు దక్కింది.

# చంద్రబాబు హామీలన్నీ 'మోసాలుగా తేలాయ్'

చెందవద్దన్న వైఎస్ జగన్.. న్యాయపోరాటం చేద్దామనీ, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని వైఎస్ జగన్ అన్నారు.శ్రీ పరాభవ నామ సంవత్సరాది.. ఉగాది సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు వైఎస్సార్‌సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు జరగాలని, విజయాలు సిద్ధించాలని, సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరూ ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని అన్నారు.కాగా, శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా రేపు (మార్చి 19న) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న ఉగాది వేడుకల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.కనిపిస్తోంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు ఖజానాకు రానివ్వకుండా.. మీ సొంత జేబులు నింపుకొంటుంటే ఖజానా దివాలా తీయకుండా ఏమవుతుంది? అందుకే మీ ప్రభుత్వంలో రాష్ట్ర పరిస్థితి ఇంత అధ్వాన్నంగా మారింది. చంద్రబాబు హామీలన్నీ మోసాలుగా తేలిపోయాయని.. ఒకవైపు జగన్ ఇచ్చిన పథకాలన్నీ రద్దు చేస్తూ, మరోవైపు రికార్డు స్థాయిలో అప్పులు చేస్తూ రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికీ మేలు చేయని టీడీపీ కూటమి ప్రభుత్వంపై అన్ని వర్గాల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. నాడు కోవిడ్ లాంటి పరిస్థితుల్లోనూ జగన్ సంక్షేమాభివృద్ధి పథకాలన్నీ అమలు చేసినప్పుడు.. ఇప్పుడు చంద్రబాబు ఎందుకు ఇవ్వలేపోతున్నారనే చర్చ ప్రతి ఇంట్లోనూ జరుగుతోందన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో మొత్తం రూ.3.31 లక్షల కోట్లు అప్పులు చేస్తే.. రూ.2.73 లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నేరుగా వేశామని గుర్తు చేశారు. ఇప్పుడు రెండేళ్లు తిరగకుండానే చంద్రబాబు ప్రభుత్వం రూ.3.30 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసినా పథకాలు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కడా అవినీతికి తావు లేకుండా పథకాలను ఇంటివద్దకే అందిస్తే.. ఇప్పుడు అంతా దోచుకో.. పంచుకో.. తినుకో.. సాగుతోందని మండిపడ్డారు. టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డా.. చంద్రబాబు 'నో యాక్షన్'..! మహిళలపై కూటమి ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, కోనేటి ఆదిమూలం, నసీర్, కూన రవికుమార్ అఘాయిత్యాలపైనా... బాబు 'నో యాక్షనే..!' అంటూ ధ్వజమెత్తారు. మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడాను ప్రజలు ఇప్పటికే గుర్తించారని.. జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తామని ప్రకటించారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. నిత్యం ప్రజలతో మమేకం అవుతూ, పార్టీలో అందరినీ కూడగట్టి ముందుకు సాగుతున్న చుండూరి రవిబాబుకు పార్టీ బాధ్యతలు అప్పగించినట్లు వెల్లడించారు. ఏడాదిన్నరగా ఆయన అంకితభావంతో పని చేస్తున్నారని అభినందించారు. ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కూడా చాలా చురుగ్గా పని చేస్తున్నారని ప్రశంసించారు. దేవుడి దయ, అందరి ఆశీస్సులుంటే ఆయన ఇంకా ఎదుగుతారని ఆకాంక్షించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు.. జరుగుతున్న పరిణామాలను వివరిస్తూ పార్టీని మరింతగా బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా శ్రేణులకు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబుతో పాటు పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఏమన్నారంటే..మన హయాంలో చరిత్రలో కనీవిని ఎరుగని మంచి చేశాం. మేనిఫెస్టో విశిష్టతను చాటి చెప్పాం.

# 'కోర్టు తీర్పులకు భిన్నంగా పోలీసులు వ్యవహరించారు'

లాకప్ నుంచి బయటకు తీసుకెళ్లారని తన రెండు కాళ్లు చీల్చి హింసించారని ఆయన పేర్కొన్నారు. తనను కస్టోడియల్ టార్చర్ చేశారని ఆరోపించారు. దీనిపై తాను న్యాయ పోరాటం చేయబోతున్నామని తెలిపారు. 5 ఏళ్ల ప్రభుత్వంలో పని చేసిన తనన్నే ఫిజికల్ హరాస్‌మెంట్ చేశారంటే, సామాన్యుల పరిస్థితి ఏంటి అని అంబటి రాంబాబు ప్రశ్నించారు.తనకు జరిగిన అన్యాయంపై తనను కోర్టులో ప్రవేశపెట్టిన రోజు జడ్జి ఎదుట అన్ని చెప్పానని, రికార్డు కూడా చేయించానని అంబటి రాంబాబు తెలిపారు. న్యాయస్థానం అంటే తమకు గౌరవం ఉందన్నారు. తన ఇంటిపై జరిగిన దాడి చేసిన నిందితులను మాత్రం బెయిల్ ఇచ్చి వదిలిపెట్టారని, తనను అమాత్రం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారని పేర్కొన్నారు. తన ఇంటికి నిప్పు పెట్టిన వాళ్లు సింపుల్‌గా స్టేషన్ బెయిల్‌పై విడుదలయి ఇంటికి వెళ్లిపోయారని తెలిపారు. మూడు ప్రధానమైన కారణాలతో తాము న్యాయ పోరాటం చేయబోతున్నామని మాజీ మంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు. న్యాయ స్థానాల తీర్పులకు భిన్నంగా పోలీసులు వ్యవహరించారని.. తనపై పెట్టిన అక్రమ కేసులపై హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశానని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సత్తెనపల్లి, నల్లపాడు, పట్టాభిపురం పోలీస్ స్టేషన్లలో అక్రమ కేసులు నమోదు చేశారన్నారు."ఏడేళ్ల లోపు శిక్షలు పడే కేసులకు స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపాలి. నేను 18 రోజులు సెంట్రల్‌జైల్లో ఉండాల్సి వచ్చింది. ఏడు సంవత్సరాలకు లోబడి శిక్ష పడే కేసుల్లో ముద్దాయిని కోర్టులో ప్రవేశపెట్టాల్సిన అవసరం లేదని గత జడ్జిమెంట్లు చెబుతున్నాయి. చట్టాన్ని పోలీసులు ఉల్లంఘించారు. రాజకీయ ఒత్తిళ్లతో నన్ను ఎక్కువ రోజులు జైల్లో పెట్టేందుకు చిన్న కేసులో కూడా కోర్టులో ప్రవేశపెట్టారు. చంద్రబాబు, లోకేష్ చెప్తే పోలీసులు నన్ను కోర్టులో ప్రవేశపెట్టారు" అని అంబటి మండిపడ్డారు"నా అరెస్టు, రిమాండ్ విధించిన వైనంపై న్యాయ పోరాటం చేస్తున్నా. సుప్రీంకోర్టు తీర్పులకు భిన్నంగా నన్ను అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఏడు సంవత్సరాల లోపు శిక్ష పడే కేసులకు కోర్టులో హాజరుపరచాల్సిన అవసరం లేదు. సుప్రీంకోర్టు కోర్టు ఆదేశాలు అలాగే ఉంది. నా మీద ఉన్న కేసులన్నీ ఏడేళ్లలోపు శిక్ష పడేవే. అయినాసరే పోలీసులు రాజకీయ ఒత్తిడికి గురై ఎక్కువ కాలం జైల్లో ఉంచేందుకు ప్రయత్నించారు. దీనిపై నేను హైకోర్టులో రిట్ పిటిషన్ వేశాను. కోర్టు అయినా రిమాండ్ విధించకుండా ఉండాల్సింది. ఈ విషయంపై కూడా హైకోర్టు రిజిస్ట్రారుకి ఫిర్యాదు చేశాం" అని అంబటి పేర్కొన్నారు.మా ఇల్లు, కార్ల మీద దాడి ధ్వంసం చేసిన వారికి స్టేషను బెయిల్ ఇచ్చారు. ఈ వ్యవహారం పై కూడా న్యాయపోరాటం చేయబోతున్నా. నన్ను లాకప్ లో హింసించారు. ఈ కస్టోడియల్ టార్చర్ మీద కూడా న్యాయపోరాటం చేస్తా. ప్రజాస్వామ్యంలో అలా జరగటానికి వీల్లేదు. రాష్ట్రంలో పోలీసులు, దొంగలు కలిసిపోయినట్టుగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో న్యాయ వ్యవస్థ ఒక్కటే మార్గం. చట్టం మీద గౌరవం పెంచటానికే న్యాయపోరాటం చేస్తున్నా.

## రాయలసీమను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదే

పండ్ల తోటల సాగును పెంచి, ఉద్యానవన రైతులకు అంతర్జాతీయ మార్కెట్ సౌకర్యాలను కల్పించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వ్యవసాయాన్ని లాభసాటి మార్చాలన్న లక్ష్యంతోనే రైతన్న మీ కోసం కార్య క్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. గోరంట్ల మండలం పాలసముద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమానికి మంత్రి సవిత బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారులతో మంత్రి సవిత రైతుల ఇళ్లకు వెళ్లి, ఏయే పంటలు వేస్తే డిమాండ్ ఉంటుందో వివరించారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. ఈ నెల 13న మూడో అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6 వేలు చొప్పున్న రూ.2,676 కోట్లు జమ చేశామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతులకు ఏటా రూ.20 వేల చొప్పున్న 2025-26 సంవత్సరానికి సంబంధించి రూ.8,985.41 కోట్లు జమ చేశామన్నారు. జిల్లాల్లో 2.65 లక్షల మంది రైతులకు రూ.360 కోట్లు జమ చేశామన్నారు. పెనుకొండ నియోజక వర్గంలో 45 వేల మందికి రూ.58 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సీఎం చంద్రబాబు రైతు పక్షపాతి అని కొనియాడారు. వ్యవసాయం లాభసాటిగా ఉండాలన్న ఉద్దేశంతో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మార్కెట్ లో డిమాండ్ అనుగుణంగా రైతులు పంట సాగు చేసేలా చైతన్యపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. వ్యవసాయాధికారులు, నిపుణులు ఏయే పంటలు సాగు చేయాలి... ఏ మోతాదులో ఎరువులు వినియోగించాలి...? అనే వివరాలను రైతులకు వారు వివరిస్తారని మంత్రి సవిత తెలిపారు. రాయలసీమకు సాగు, తాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. కృష్ణా జలాలను హంద్రీనీవా ద్వారా కుప్పానికి, మడకశిరకు సాగు, తాగునీటిని ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. రూ.30 వేల కోట్ల గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా రాయలసీమను తీర్చిదిద్దడానికి సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో పండ్ల తోటల సాగును పెంచి, ఉద్యానవన రైతులకు అంతర్జాతీయ మార్కెట్ సౌకర్యాలను కల్పించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రానున్న మూడేళ్లలో రాయలసీమ రూపు రేఖలు మారిపోవడం ఖాయమని మంత్రి సవిత ధీమావ్యక్తం చేశారు. రాయలసీమను రతనాల సీమగా మార్చాలని అన్న ఎన్టీఆర్ సంకల్పించారని మంత్రి సవిత తెలిపారు. ఆయన స్ఫూర్తి తో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు... సీమకు తాగు, సాగునీరందించడానికి విశేష కృషి చేస్తున్నారన్నారు.రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం రూ.12,441 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.2,011 కోట్లుమ మాత్రమే ఖర్చుచేసిందన్నారు.

# బిజెపి ప్రభుత్వం మన్రేగా పథకాన్ని బ్రస్టు పట్టించింది

ఇదే జిల్లాలో పథకాన్ని ప్రారంభించడం ూ= చేసిన కృషి కాంగ్రెస్ హయాంలో ఉపాధి హామీ పథకం బాగా నడిచింది ఇప్పుడు పథకాన్ని బ్రస్టు పట్టించారు ఆనాడు ఉపాధి హామీ పథకం అంటే గ్రామాల్లో పండుగ చేసిన పనికి వేతనాలు బ్యాంకుల్లో వేయించిన ఘనత ూ= ది మన రాష్ట్రంలో ఈ పథకం ఒక రికార్డ్ ఇతర రాష్ట్రాలకు , వివిధ దేశాలకు కాంగ్రెస్ అమలు చేసిన పథకం ఆదర్శం ఎన్నో పెద్ద పెద్ద యూనివర్సిటీలు కూడా మన్రేగా పై ఆర్టికల్స్ రాశారుబీజేపీ వచ్చాక ఉపాధి హామీ పథకంలో ఊపిరి తీశారు ఆనాడు కాంగ్రెస్ హయాంలో 100 రోజులు పక్కాగా పని ఉండేది ఇప్పుడు 52 రోజులు కూడా ఇవ్వడం గగనం అయ్యిందిఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో కోటి మంది శ్రామికులు లబ్ధి పొందారు బీజేపీ ప్రభుత్వం ఏడాదికి ఏడాది కార్డులు రద్దు చేస్తుంది నానా రాష్ట్రంలో గత ఏడాది 20 లక్షల కార్డులు తొలగించారు జవి స్త్ర త్మీఎ స్త్ర చట్టం తెచ్చారు ఈ చట్టం లో 40 శాతం నిధులు రాష్ట్రం పెట్టుకోవాలట గతంలో మన్రేగా పథకంలో 100 శాతం వేతనాలు కేంద్రం ఇచ్చేది ఇప్పుడు రాష్ట్రాలను భాగస్వామ్యం చేస్తే నిధులు వస్తాయా ? రాష్ట్రం 40 శాతం ఇవ్వకుంటే పని లేదా ? రాష్ట్రాలు చేతులు ఎత్తేస్తే కేంద్రం కూడా నిధులు ఇవ్వదా ? ఉపాధి హామీ పని ని చంపాలని కేంద్రం కుట్రలు చేస్తుంది కాంట్రాక్టర్ల చేతుల్లో ఉపాధి హామీ పథకాన్ని పెడుతుంది 80 వేల కోట్లను కాంట్రాక్టర్లకు దోచి పెట్టాలని చూస్తున్నారు అందుకే పని దినాలు తగ్గించి కుట్రలు చేస్తున్నారు 50 రోజులు పని ఇవ్వని వాళ్ళు 125 రోజులు ఇస్తాం అంటే నమ్మడానికి మేము గొర్రెలం కాదు 125 రోజులు అనేది అంతా బూటకం బీజేపీ చేసే ప్రచారం అంతా అసత్యం బీజేపీ తెచ్చిన గ్రామ్ జి చట్టంతో పని దొరకదు గ్రామాల్లో మళ్లీ వలసలు పెరుగుతాయి మన్రేగా పథకంలో పనులు గ్రామ సభల భాద్యత గ్రామ్ జి పథకంలో పనులు ఢిల్లీ వాళ్ళు నిర్ణయిస్తారట మనకేం కావాలో అడిగి హక్కు తీసేస్తే ఎలా ? పనిని హక్కుగా కాకుండా ప్రభుత్వం నిర్ణయిస్తోంది అంటే ఎలా ? గ్రామ్ జి పథకానికి చంద్రబాబు మద్దతు ఇవ్వడం దుర్మార్గం ఇక్కడ మద్దతు అంటారు .. ఢిల్లీ వెళ్లి గ్రామ్ జి పథకానికి నిధులు ఇవ్వాలని అడుగుతారు రాష్ట్రం నెత్తిన భారం వేసే గ్రామ్ జి పథకానికి మీరు ఎందుకు మద్దతు ఇచ్చారు ? రాష్ట్రం ఇప్పటికే 12 లక్షల కోట్ల అప్పుల్లో ఉంది ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి దిక్కులేదు గ్రామ్ జి పథకంతో 40 శాతం వాటా కింద 5 వేల కోట్ల భారం పడుతుంది మాచింగ్ గ్రాంట్ కింద ఇచ్చే పథకాలకు నిధులు ఇచ్చేందుకు దిక్కులేదు ఇప్పుడు మన్రేగా కు మీరు 5 వేల కోట్లు ఇస్తారా ? మోడీ కి మద్దతు ఇవ్వడానికి మీకు సిగ్గుండాలి విబి జి రామ్ జి పథకం దిక్కుమాలిన పథకం రాష్ట్రంలో ప్రజలు గ్రామ జి పథకాన్ని వ్యతిరేకించాలి మన్రేగా పథకాన్ని పునరుద్ధరించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి ఉపాధి హామీ పరిరక్షణ పోరాటం లో భాగం కావాలి కాంగ్రెస్ రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టింది బాధాకరం. స్కూలు పిల్లలకు కూడా డ్రగ్స్ సరఫరా అవుతోంది. డ్రగ్స్, ల్యాండ్, లిక్కర్ దందాలన్నీ కాంగ్రెస్ కనుసన్నల్లో సాగుతోందిఆర్ఎస్ఎస్ ని నిషేధించాలని కాంగ్రెస్ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. భారత నిఘా విభాగం 'రా'ను కూడా నిషేధించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

## మున్సిపల్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం







**డోన్ టౌన్,మార్చి18,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తమ పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ 8వ వార్డు కౌన్సిలర్ డి. మౌలాబి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజలకు సేవలందించిన ప్రజాప్రతినిధులను అభినందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వారి కృషి అభినందనీయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ మాజీ చైర్మన్ సప్తశైల రాజేష్, మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, మాజీ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్న కేశవయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ న్యాయవాది నాగభూషణ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడు, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి విలు వద్య పోటీలకు ఎంపికైన క్రీడాకారులను సన్మానించిన డాక్టర్. శంకర్ శర్మ







**కర్నూలు స్పోర్ట్స్, మార్చి 18, (సీమకిరణం న్యూస్) :** కర్నూలుకు చెందిన ఆరుగురు విద్యార్థులు జాతీయ స్థాయి విలువిద్య పోటీలకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. గుంటూరు లో ఈనెల 25 నుంచి 30వ తేదీ వరకు జాతీయ స్థాయి విలువిద్య పోటీలు కొనసాగుతున్నాయి. ఈపోటీలకు కర్నూలు జిల్లా నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపికైనారు. వీరిని డాక్టర్ శంకర్ శర్మ కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో సన్మానించి జాతీయ స్థాయిలో కర్నూలు కు గుర్తింపు తీసుకుని రావాలని కోరారు. ఈసందర్భంగా విలువిద్య క్రీడ గొప్ప తనాన్ని డాక్టర్. శంకర్ శర్మ వివరించారు. విలువిద్య ప్రాచీనమైన క్రీడ అన్నారు. విద్యార్థులు విలువిద్యలో శిక్షణ తీసుకోవడం వల్ల వారికి ఏకాగ్రత, మనోధైర్యం పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి భూపతి రావు, ఆర్చరీ అసోసియేషన్ సెక్రటరీ నాగరత్నమయ్య, కోచ్ వంశీ కృష్ణ, భరత్ ఎన్. గునిత్ రెడ్డి, క్రీడాకారులు కే.అవంతిక, ఎస్. ఇశాంత్, అద్విత, బీ. ఆద్యా, వర్షిణి పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ఐద్వా సేవా కార్యక్రమం -- పేద ముస్లిం కుటుంబాలకు తోఫాల పంపిణీ







**డోన్ టౌన్,మార్చి 18,(సీమ కిరణం న్యూస్):** పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు మరియు పండుగకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం బుధవారం డోన్ పట్టణంలోని శ్రీరామనగర్, వైఎస్సార్ నగర్ కాలనీల్లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం మాట్లాడుతూ, ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు పాటిస్తూ జరుపుకునే రంజాన్ పండుగ పవిత్రతను వివరించారు.ఆమె మాట్లాడుతూ, మహిళలు మరియు బాలికలపై జరుగుతున్న అన్యాయాలు, దాడులు, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా ఐద్వా నిరంతరం పోరాటం చేస్తున్నదని చెప్పారు. సమాజంలో మద్యం, మట్కా, గంజాయి వంటి మాదకద్రవ్యాల వ్యసనాల వల్ల మహిళల జీవితాలు చీకటిలోకి వెళ్లిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అశ్లీలతకు వ్యతిరేకంగా కూడా సంఘం పోరాటం కొనసాగిస్తోందని తెలిపారు.రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి ఇంట్లో ఆనందంగా జరగాలని ఆకాంక్షిస్తూ, పేద ముస్లిం కుటుంబాలకు సహాయం అందించడం ద్వారా వారి ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొల్పడం ఐద్వా లక్ష్యమని పేర్కొన్నారు. రంజాన్ కేవలం ఆచారం మాత్రమే కాకుండా సేవా భావానికి ప్రతీక అని, పేదలతో పండుగ ఆనందాన్ని పంచుకోవడం సంఘం ముఖ్య లక్ష్యమని తెలిపారు. సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించడంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కీలకమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు మాధవి, బీబీ, సూర్య పద్మావతి, సిరిన, ఇర్ఫాన, సులోచనలతో పాటు పలువురు ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది రంజాన్ పండుగల శుభాకాంక్షలు

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు క్రైమ్, మార్చి 18, (సీమకిరణం న్యూస్):**కర్నూలు జిల్లా ప్రజలకు ఉగాది , రంజాన్ పండుగల శుభాకాంక్షలను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ మాట్లాడుతూ " శ్రీ పరాభవ నామ" ఉగాది తెలుగు ప్రజల నూతన సంవత్సర ఆరంభాన్ని సూచించే శుభపర్వదినమని పేర్కొన్నారు. రంజాన్ పండుగ పరస్పర స్నేహభావం, సహానానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కర్నూలు జిల్లా ఎల్లప్పుడూ మత సామరస్యానికి ప్రతీక గా ఉంటుందన్నారు. జిల్లా ప్రజలు ఈ పండుగలను ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మరోసారి జిల్లా ప్రజలకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుభాకాంక్షలు తెలియజేశారు .

## డోన్ డివిజన్ లో విత్తన గుళికల తయారీతో పిఎండిఎస్ పంట ప్రారంభం




**డోన్ టౌన్,మార్చి 18,(సీమ కిరణం న్యూస్):** డోన్ మండలం వెంకటాపురం క్లస్టర్ పరిధిలోని అబ్బీరెడ్డి పల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో విత్తన గుళికలు ( సీడ్ బెల్స్) తయారీ మరియు పిఎండిఎస్ ( ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) పంట విత్తడం కార్యక్రమం ద్వారా క్లస్టర్ ఇంచార్జ్ లోకేష్ ఆధ్వర్యంలో రైతు సుంకన్న వ్యవసాయ భూమిలో 30 రకాల విత్తనాలతో విత్తన గుళికలు తయారు చేసి పిఎండిఎస్ పంటను విత్తడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు విత్తన గుళికల ప్రాముఖ్యత, పిఎండిఎస్ పద్ధతి ప్రయోజనాలు, తక్కువ ఖర్చుతో సహజ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశాలు, నేల ఆరోగ్యం పరిరక్షణ మరియు జీవ వైవిధ్యం పెంపుపై మరియు వర్షాధార ప్రాంతాల్లో ముందస్తుగా విత్తడం ద్వారా మొలకలు మెరుగ్గా రావడం, నేల తేమ సంరక్షణ, పంట స్థిరత్వం పెరగడం వంటి ప్రయోజనాలను రైతులకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడిపిఎంఅబ్దుల్ సలాం, రామకృష్ణ ఎన్ ఎఫ్ ఏ ఎస్, ఎం టి రామాంజినేయులు, ఎఫ్ ఎం టి లు, బి ఓ ఏ, ఐ సి ఆర్ పి ఎస్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## అల్లాన్ని నేరుగా తినలేరా..? అయితే అల్లం పాలను తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!



అల్లంను మనం నిత్యం అనేక రకాల వంటల్లో వేస్తూనే ఉంటాం. ముఖ్యంగా మసాల వంటకాల్లో అల్లాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అల్లంను వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కనుక అల్లాన్ని నేరుగా తినమని లేదా అల్లం రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే అల్లం ఘాటుగా ఉంటుంది కనుక దీన్ని కొందరు నేరుగా తినలేరు. కానీ అల్లాన్ని పాలలో వేసి మరిగించి కూడా తీసుకోవచ్చు. ఇలా తీసుకున్నా కూడా ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. అల్లం, పాలు కాంబినేషన్ చాలా శక్తివంతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమం అనేక లాభాలను అందిస్తుంది. అల్లం పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులు సైతం అవుతాయి.

### సీజనల్ వ్యాధులకు..

అల్లంలో శక్తివంతమైన కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల అల్లం పాలను సేవిస్తుంటే జీర్ణాశయ ఎంజైమ్‌లు, జీర్ణ రసాలు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అల్లంలో జింజరాల్ అనే శక్తివంతమైన బయో యాక్టివ్ సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకంగా పనిచేస్తుంది. దీని వల్ల శరీరంలోని వాపులను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు తగ్గుతాయి. ఒళ్లు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

## చిన్న జిల్లాల పెద్ద కథ.. కేసీఆర్ దార్శనికత

### తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి నేటితో 9 ఏండ్లు




ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో జిల్లాల పాత్ర ఎంతో కీలకమైనది. ప్రజల చింతలు తీర్చి, ప్రజల చెంతకు పాలనను చేర్చేవి జిల్లాలే. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందేది జిల్లా యంత్రాంగాల ద్వారానే. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచేవి జిల్లాలే. పాలనలో ఎంతో ప్రాముఖ్యమున్న జిల్లాలను ఉమ్మడి పాలకులు విస్మరించారు. స్వరాష్ట్రంగా ఏర్పడ్డ నాడు తెలంగాణలో పది జిల్లాలే ఉండగా, ఒక్కో జిల్లాలో 50-60 మండలాలు ఉండేవి. జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. ఈ కష్టాలన్నింటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చెక్ పెట్టారు. స్వరాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన రెండేండ్లలోనే 10 జిల్లాలను 33 జిల్లాలుగా విభజించి, ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లిన ఘనత కేసీఆర్‌దే. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పాలనలో అనేక మౌలిక మార్పులు, చేర్పులు, సంస్కరణలు చేపట్టింది. అంతేకాదు, చిత్తశుద్ధితో తక్షణమే వాటిని అమలుపరిచింది. పాలనా సంస్కరణల్లో జిల్లాల పునర్విభజన చాలా కీలకమైనది. ఈ నేపథ్యంలో జిల్లా ప్రాదేశిక ప్రాంతాన్ని పునర్విభజన చేసి, ప్రజల సమీపానికి జిల్లా పాలనను తీసుకెళ్లింది నాటి ప్రభుత్వం. మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో పట్టుదలను ప్రదర్శించి జిల్లాల పునర్విభజన చేశారు. గతంలో ఉన్న పది జిల్లాల్లో ఒక్క హైదరాబాద్ మినహా, మిగతా తొమ్మిది జిల్లాలను కొత్తగా రెండు నుంచి ఆరు జిల్లాలుగా విభజించారు. మొత్తం 31 జిల్లాలుగా విభజించి 2016 అక్టోబర్ 11 నుంచి అమల్లోకి తెచ్చారు. ఆ తర్వాత మరో రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు, 74 రెవెన్యూ డివిజన్లు, సుమారు 610 మండలాలు, 10,909 రెవెన్యూ గ్రామాలు, 32 జిల్లా పరిషత్తులు, 12,769 గ్రామ పంచాయతీలు, 129 మున్సిపాలిటీలు, 13 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. ప్రజా అవసరాలు, భౌగోళిక స్వరూపం, పాలనా సౌలభ్యం మొదలగు అంశాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా, రెండు మల్టీ జోన్లుగా, 7 జోన్లుగా విభజించి పాలనను కేసీఆర్ ప్రజల చెంతకు చేర్చారు. జిల్లా ప్రాదేశిక ప్రాంతాన్ని, పాలనను ప్రజా అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకరించి, పాలనా యంత్రాంగం మొత్తాన్ని ఎక్కడో సుదూరంగా ఉన్న గ్రామీణ పేద ప్రజల ముంగిటకు కేసీఆర్ తీసుకువచ్చారు. తద్వారా గత అరవై తొమ్మిది ఏండ్ల నుంచి ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దూరం చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కింది. జిల్లాల పునర్విభజన అంటే రాష్ట్ర భౌగోళికపరమైన ఉపరితల స్వరూపం, సరిహద్దులను మార్చే ప్రక్రియ మాత్రమేనని కొందరు భావించారు. కానీ, ఈ పాలనా సంస్కరణ ఒక మౌలిక మార్పుగా, భౌగోళిక, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, సమతుల్య సమాజ నిర్మాణ ప్రక్రియలో ఒక భాగంగా పరిగణించాలి.

## రాత్రి పూట మీరు తినే ఆహారంలో వీటిని చేర్చుకోండి.. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు..



అధికంగా బరువు ఉన్నవారు రాత్రి పూట భోజనాన్ని త్వరగా ముగిస్తుంటారు. రాత్రి పూట తినే ఆహారంలో చపాతీలను చేర్చుకుంటారు. అంతే కాదు రాత్రి పూట ఆహారాన్ని తక్కువగా తింటారు. ఇలా బరువు తగ్గాలనుకునే వారు రాత్రి భోజనం పట్ల అనేక జాగ్రత్తలను పాటిస్తుంటారు. అయితే బరువు తగ్గాలంటే పలు ఆహారాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. సరైన పోషకాలు ఉండే ఆహారాలను తింటే బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ క్రమంలోనే రాత్రి పూట కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గుతారు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి కనుక ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అధిక బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్న వారు రాత్రి పూట ఈ ఆహారాలను తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది.

### స్కిన్‌లెస్ చికెన్, చేపలు, కూరగాయలు..

రాత్రి పూట ఆహారంలో స్కిన్ లెస్ చికెన్ తినవచ్చు. ఇది అద్భుతమైన ప్రోటీన్లను అందిస్తుంది. అలాగే రాత్రి పూట ఆహారంలో చేపలను తింటున్నా మేలు జరుగుతుంది. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. సోయా టోఫులో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. పప్పు దినుసులు, శనగలను తింటున్నా కూడా ఫలితం ఉంటుంది. వీటిల్లో ఫైబర్, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గేలా చేస్తాయి. పిండి పదార్థాలు చాలా తక్కువగా ఉండే కూరగాయలను రాత్రి పూట తినాల్సి ఉంటుంది. పాలకూర, బ్రోకలీ, కాలిఫ్లవర్, మొలకలు, క్యాప్సికం, పుట్ట గొడుగులు, గ్రీన్ బీన్స్ వంటి ఆహారాలను రాత్రి పూట తింటుంటే మేలు జరుగుతుంది.

### కినోవా, బ్రౌన్ రైస్..

సంక్లిష్టమైన పిండి పదార్థాలు ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. కినోవా, బ్రౌన్ రైస్, చిలగడదుంపలు వంటి వాటిల్లో సంక్లిమైన పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్‌గా మారేందుకు సమయం పడుతుంది. పైగా వీటిని కాస్త తిన్నా చాలు, వీటిల్లో ఉండే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇలా ఇవి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను కూడా రాత్రి పూట తినవచ్చు. అవకాడో, బాదంపప్పు, వాల్ నట్స్, చియా సీడ్స్‌ను రాత్రి పూట తినవచ్చు. అలాగే ఆలివ్ ఆయిల్‌ను కూడా తీసుకోవచ్చు. ఇవన్నీ రాత్రి పూట తీసుకోదగిన ఆహారాలు. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి.

### ఈ కాంబినేషన్ ట్రై చేయండి..

రాత్రిపూట ఆహారంలో చేపలను, కూరగాయలను కలిపి కాంబినేషన్‌లో తినవచ్చు. లేదా చికెన్, వెజిటబుల్ సలాడ్, ఫ్రూట్ సలాడ్ వంటి వాటిని కలిపి తీసుకోవచ్చు. బ్రౌన్ రైస్, వెజిటబుల్ సూప్‌ను కలిపి తీసుకోవచ్చు. సోయా టోఫు, కూరగాయలను కలిపి కూడా తినవచ్చు. ఇలా రాత్రి పూట భోజనాన్ని ప్లాన్ చేసుకోవచ్చు. అయితే ఆరోగ్యకరమైన ఆహారాలను తిన్నప్పటికీ వీటిని రాత్రి పూట తక్కువ మోతాదులోనే తినాలి. ఇతర ఆహారాలతో పోలిస్తే ఇవి బరువు తగ్గేందుకు మనకు ఎంతో ఉపయోగపడతాయి. కానీ ఎక్కువ మోతాదులో మాత్రం తినకూడదు. ఇక రాత్రి పూట భోజనాన్ని వీలైనంత త్వరగా తినేయాల్సి ఉంటుంది. భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 2 నుంచి 3 గంటల వ్యవధి ఉండేలా చూసుకోవాలి. చక్కెర ఉండే ఆహారాలు, ప్రాసెస్ ఫుడ్స్, శీతల పానీయాలను తాగకూడదు. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే అధిక బరువును చాలా తేలిగ్గా తగ్గించుకోవచ్చు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com